## నాకే ఈ పరిస్థితి ఎదురయితే..

### – సామాన్యుల గతేం కాను: మెక్సికో అధ్యక్షురాలు

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబర్6 : మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచొకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు. దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. ఈ ఘటనపై క్లాడియా తాజాగా స్పందించారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు

మొదటిపేజీ తరువాయి

ఎక్కువ డాక్యుమెంట్స్ తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు. ఒక డాక్యుమెంట్ రైటర్ వద్ద దొరికిన 10వేల రుపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో అన్నకోణంలో దర్యాప్తు చేస్తున్నామని,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ ఉండడంపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.

## బండి బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ

మొదటిపేజీ తరువాయి

సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జీ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

మొదటిపేజీ తరువాయి

నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135–ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

## రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

## గతంలో వచ్చిన 25 వేల ఓట్లు తెచ్చుకోగలరా

మొదటిపేజీ తరువాయి

స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

## డిస్పీలకు శిక్షణ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు.ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజేంద్రనగర్‌లో విషాద ఘటన

మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ ఎంటరవుతూనే ఉంది. తాజాగా డ్రగ్స్ తీసుకుని ఓ వ్యక్తి మరణించడం సంచలనంగా మారింది. డ్రగ్స్ ఓవర్ డోస్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. రాజేంద్రనగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మొబైల్ రిపేర్ బిజినెస్ చేస్తున్న అలీ డ్రగ్స్‌కు బానిసగా మారాడు. డ్రగ్స్ తీసుకోకుండా ఉండలేని పరిస్థితికి వచ్చాడు. ఈ క్రమంలో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌లో అలీ డ్రగ్స్ సేవించాడు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్‌గా తీసుకోవడంతో అలీ ప్రాణాలు కోల్పోయాడు.

# అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

### చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్

(ఆకాంక్ష న్యూస్)

ఇస్లామాబాద్,నవంబర్6 : ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్–అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టా÷–గ్గ÷ట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్–పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అఏ÷–గాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్–ఇ–తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది. అప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

# 38వరోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

### – సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు

### – 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు

(ఆకాంక్ష న్యూస్)

వాషింగ్టన్,నవంబర్6 :అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య

(ఆకాంక్ష న్యూస్)

సంగారెడ్డి, నవంబర్ 6 : అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్షియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది.ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

మొదటిపేజీ తరువాయి

క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో

45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్ అభివృద్దిని విస్మరించిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.



# బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లిటౌన్, నవంబర్-06(ఆకాంక్ష) : బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా చేపట్టిన బాల్య వివాహాలను నిరోధన పోస్టర్ నో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి వేణుగోపాల్, జనరల్ స్పెషలిస్ట్ సుచరిత, డి.హెచ్.ఈ.డబ్ల్యూ కోఆర్డినేటర్ దయ అరుణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగ్సాన్పల్లిలో అయ్యప్ప స్వాములకు విందు భోజన అన్నదానం కార్యక్రమం




మెదక్. నవంబర్ 06(ఆకాంక్ష) : పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామంలో భక్తి, భవ్యతలతో అయ్యప్ప స్వాములకు విందు భోజనం ఏర్పాటు చేశారు. స్థానిక శ్రీ మురళి వేణుగోపాల స్వామి దేవస్థానం సన్నిధానంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఎర్రం సంగీత రవీందర్ దంపతులు స్వయంగా స్వామి సన్నిధిలో పూజా కార్యక్రమాలను నిర్వహించి, అయ్యప్ప పాటలతో వాతావరణాన్ని మార్మోగించారు. అనంతరం వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులు భక్తిగీతాలు పాడుతూ స్వామివారి దీక్షలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రవీందర్ గుప్తా కుటుంబం స్వాములు, భక్తుల కోసం ప్రత్యేకంగా విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. రకరకాల కూరలతో, సంప్రదాయ వంటకాలతో సుమారు 20 మందికి పైగా అయ్యప్ప స్వాములు, వందలాది మంది భక్తులు భోజనం చేశారు. పూజా కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా రవీందర్ గుప్తా కుటుంబానికి అయ్యప్ప స్వాములు దీవెనలు అందించినట్లు భక్తులు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని భక్తి వాతావరణాన్ని మరింత చక్కదిద్దారు.

# ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

జనగాం జిల్లా/యశ్వంత పూర్, నవంబర్ 06 (ఆకాంక్ష న్యూస్): యశ్వంతపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని మూడో రోజు తిరుమలేశ్ సార్ ప్రారంభించి, వాలంటీర్స్ చదువుకుం టూ సమాజ సేవ ద్వారా జాతీయ భావాలు, శ్రమించే తత్వం, నాయకత్వ లక్షణాలను, సమాజ రుగ్మతలపై స్పందించే గుణం, నలుగురితో కలిసి పనిచేయడం, దేశభక్తి కలిగి సంఘ సేవ చేసే యూనిఫామ్ లేని సైనికులుగా అపురూపమైన అవకాశాన్ని వాలంటర్లు పొందాలని సూచనలు చేశారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు యశ్వంతపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ఇఫ్తాకారుద్దీన్ ఆధ్వర్యంలో సిబ్బందితో ఇంటరాక్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వాలెంటర్లను ఉద్దేశించి జాతిని జాగృత పరిచి తద్వారా దేశాన్ని ఉజ్వల భవిష్యత్తులోకి నడిపించడంలోను, సామాజిక సేవలలో విద్యార్థులను భాగస్వాములను చేసి వారి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయడం మరియు విద్యార్థి యువత నిరాశ, నిస్పృహలకు గురికాకుండా అనవసర ఆవేశాలతో హింస మార్గం వైపు మరలకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నమే ఎన్ ఎస్ ఎస్ ప్రధాన ధ్యేయం అని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవి ప్రసాద్, కళాశాల అధ్యాపకులు సేవా, సమ్మయ్య మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో దారి మైసమ్మల కూల్చివేతలు





గోదావరిఖని. నవంబర్ 06(ఆకాంక్ష) : గోదావరిఖని పట్టణంలో దారి మైసమ్మల కూల్చివేతలు స్థానికుల ఆగ్రహానికి కారణం అవుతున్నాయి. ఏకంగా పాత కాలం నాటి భక్తి స్థలాలుగా భావించే దారి మైసమ్మ విగ్రహాలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేయడం స్థానిక భక్తజనులను కలచివేసింది. తెలంగాణలో రాయినీ దేవుడిగా భావించే ఆచారం వేల ఏళ్లుగా కొనసాగుతోంది. రహదారి పక్కన ఎక్కడైనా ప్రమాదాలు జరగకుండా కాపాడాలని నమ్మి ప్రజలు దారి మైసమ్మలను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తూ వస్తుంటారు. ఇదిలా ఉంటే గోదావరిఖని పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ఈ మైసమ్మ విగ్రహాలను కూల్చివేశారు. స్థానికంగా ఉండే కొంతమంది ప్రజలు వ్యాపారస్తులు వారి దుకాణాల సముదాయాల ముందు ఉదయం లేచి చూసేసరికి మైసమ్మ విగ్రహం లేక పోవడంతో షాక్‌కు గురయ్యారు. చుట్టు పక్కల విచారించగా, రాత్రి వేళల్లో ఎవరో వ్యక్తుల విగ్రహాలను కూల్చివేసినట్టు భావిస్తున్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని దారి మైసమ్మ విగ్రహాలను తీసివేయడం ఎప్పుడూ చర్చి నియాంశంగా మారింది. ఈ ఘటనపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు. మైసమ్మ విగ్రహాలను కూల్చడం పాపం%ౌ% ఇది ప్రజల నమ్మకాన్ని అవమానపరచడం అంటూ మండిపడుతున్నారు. దారి మైసమ్మ మా ఊరి ఆత్మ.. ఆమె కూల్చేస్తే మన ఊరికి కాపాడే శక్తి తగ్గిపోతుంది" అంటూ పెద్దవారు విచారం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కొంతమంది స్థానికులు ఇది మున్సిపల్ సిబ్బందిచే జరిగిందా, లేక ప్రైవేటు కాంట్రాక్టర్లు రోడ్డు పనుల కోసం కూల్చారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నుంచి మాత్రం ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు. పట్టణంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. ధార్మిక భావాలను దెబ్బతీసే ఈ చర్యపై విభిన్న వర్గాల ప్రజలు ఖండన వ్యక్తం చేస్తున్నారు. "రోడ్డు మీద ఉన్నా, మైసమ్మ అంటే భక్తి, నమ్మకం%ౌ% దాన్ని కూల్చడం మానవత్వానికి విరుద్ధం" అంటూ స్థానికులు వ్యాఖ్యానించారు.

# కూల్చిన వాటిని కట్టించేందుకు కమిషన్‌లు దొబ్బే కార్యక్రమం

## - దారి మైసమ్మ గుడులను కూల్చి వేయడం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే

## - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని. నవంబర్06(ఆకాంక్ష) : రామగుండం ప్రాంతంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న కూల్చివేతలపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండంలో కూల్చిన వాటిని కట్టించేందుకు "కమిషన్‌లు దొబ్బే కార్యక్రమం" పేరుతో దోపిడీ జరుగుతోందని ఆయన విమర్శించారు. చిన్నచిన్న వ్యాపారులు, పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. నిన్న రాత్రి ఆకస్మికంగా దారి మైసమ్మ గుడులను కూల్చి వేయడం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బస్తీలో ప్రజలు ప్రతి సంవత్సరం మైసమ్మ తల్లిని పూజిస్తూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించే ఆచారం ఉన్నదని గుర్తుచేశారు. అటువంటి ఆరాధ్య దైవాల గుడులను ఎవరు కూలగొట్టమని ఆదేశించారు? ఎవరి ఆజ్ఞతో ఈ చర్య జరిగింది?" అంటూ ప్రశ్నించారు. దారి మైసమ్మ గుడులను మున్సిపాలిటీ కూల్చిందా? లేక సింగరేణి సంస్థ కూల్చిందా? అన్న విషయం ఇప్పటికీ స్పష్టంగా తెలియక పోవడం గోదావరిఖని ప్రజల్లో అయోమయాన్ని కలిగిస్తోందని ఆయన తెలిపారు. ఈ ఘటనపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సెంటిమెంట్లను కించపరిచే విధంగా ఎవరు వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుకంటి చందర్ అన్నారు. కూలగొట్టిన గుడులను తిరిగి పునర్నిర్మించే బాధ్యత ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌దే అని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాలు, భక్తి భావాలు కూల్చివేతల కింద దెబ్బతినకూడదు. దారి మైసమ్మ గుడులను తక్షణమే పునర్నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కఠినంగా హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనుల నిర్మాణంలో వేగం పెంచాలి

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, నవంబర్-06 (ఆకాంక్ష): ఇందిరమ్మ ఇండ్ల పనుల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని నియోజకవర్గంలో మంథని ముత్తారం రామగిరి కమాన్పూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మన జిల్లాలో ఉన్న 4 మండలాల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పురోగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన 45 రోజులలో నిర్మాణ పనులు ప్రారంభించిన పక్షంలో సదరు ఇండ్లను రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆసక్తి చూపని లబ్ధిదారుల నుంచి ఆ ఇండ్లు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేసి లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్ధిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

బెల్లంపల్లి. నవంబర్ 6(ఆకాంక్ష) : బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి కూరగాయల మార్కెట్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఉపాధి కోల్పోతున్న వ్యాపారులు, చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పట్టణంలో గౌరవ సబ్‌కలెక్టర్‌కి, మున్సిపల్ కమిషనర్‌కి పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ, "పట్టణ అభివృద్ధి పనులకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. కానీ ఈ రోడ్డు విస్తరణలో జీవనాధారమైన దుకాణాలు, షెడ్లు కోల్పోతున్న వ్యాపారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గతంలో కూడా విస్తరణల కారణంగా ఉపాధి కోల్పోయిన వారి పరిస్థితి దయనీయమైందని గుర్తించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపాధి కోల్పోతున్న వారందరి వివరాలను సేకరించి, ఎటువంటి అవినీతి లేకుండా, పారదర్శకంగా ప్రభుత్వం పరిహారం చెల్లించాలన్నారు. అలాగే, ప్రభుత్వం స్వయంగా కొత్త షాపులు, షెడ్లు నిర్మించి బాధితులకు అందజేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల ప్రజలు వాహనాలను రోడ్డుపైనే నిలపవలసి వస్తోందని, ఫలితంగా పోలీసులు ఫోటోలు తీసి చలాన్లు విధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బజార్ ప్రాంతంలో ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, జిల్లా సమితి సభ్యుడు రత్నం రాజం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు బొల్లం సోనీ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో ప్రైవేట్ పాఠశాలల దందా



పెద్దపల్లిటౌన్, నవంబర్ 6 (ఆకాంక్ష): పదో తరగతి ఎస్.ఎస్.సి. బోర్డు పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు రూ.125 నుండి రూ.150 వరకు మాత్రమే ఉండగా, కోల్ బెల్ట్ ప్రాంతంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై భారీ భారం మోపుతున్నాయి. పదో తరగతి ఎగ్జామ్ ఫీజు పేరుతో ఈ పాఠశాలలు రూ.1500 నుండి రూ.2000 వరకు వసూలు చేస్తున్నట్టు తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని దీనిపై ప్రశ్నించగా, "మేము అనేక ఎగ్జామ్లు పెడతాం..అందుకే అదనంగా ఫీజు తీసుకుంటున్నాం" అంటూ నిర్లజ్జగా సమాధానం చెప్పినట్లు సమాచారం. ప్రభుత్వ నిర్దేశిత నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేస్తున్నా, విద్యాశాఖ అధికారులు మాత్రం పూర్తిగా కనీస స్థాయి చర్యలు కూడా తీసుకోవడంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యార్థి సమాఖ్య (%బీూఖీ%) నాయకులు పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి ఎండి వాజిద్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి (%ఱ.వా%)కి వినతిపత్రం సమర్పించారు. "ప్రభుత్వం నిర్ణయించిన పరిమితికి మించి ఫీజులు వసూలు చేసిన ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే దర్యాప్తు జరిపి, అదనంగా తీసుకున్న డబ్బును విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని" వారు డిమాండ్ చేశారు. ఎండి వాజిద్ మాట్లాడుతూ, "పేద తల్లిదండ్రులపై ప్రైవేట్ పాఠశాలలు బరువెక్కిస్తున్నాయి. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్య ఒక సేవగా ఉండాలి, వ్యాపారంగా కాకూడదు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో %బీూఖీ% కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు రెమ్మ సతీష్, రాజేష్, నారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా మంజూరుకు రూ.10 వేల లంచం

## - ఏసీబీ వలలో వ్యవసాయ అధికారి



మహబూబాబాద్. నవంబర్ 6(ఆకాంక్ష) : ప్రజా సేవకుడిగా ఉండాల్సిన అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడిన ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. మరిపెడ మండల వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్న ఏఈఓ (అసిస్టెంట్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్) గాడిపెల్లి సందీప్ అనే అధికారి, చనిపోయిన రైతు బీమా మంజూరుకు రూ.10 వేల రూపాయల లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీ అధికారుల చేతికి చిక్కాడు.వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వెల్లడించిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలంలోని అనేపురం గ్రామానికి చెందిన రైతు బిక్కు అక్టోబర్ 14న మరణించాడు. రైతు బీమా పథకంలో నామినీగా ఉన్న రైతు కుమారుడు, బీమా పొందేందుకు గత నెల 30న మరిపెడ వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాడు. అయితే దరఖాస్తు పరిశీలన కోసం వచ్చినప్పుడు ఏఈఓ గాడిపెల్లి సందీప్ "రూ.20 వేలు ఇస్తేనే పత్రాలు ఆన్లైన్ చేస్తాను" అంటూ లంచం కోరినట్లు తెలిసింది.దీనితో అవినీతిని సహించలేని బాధితుడు నేరుగా వరంగల్ ఏసీబీ కార్యాలయాన్ని సంప్రదించి ఫిర్యాదు చేశాడు. ఏసీబీ అధికారులు ముందస్తుగా ఉచ్చుపన్ను వేసి గురువారం మరిపెడలోని జేజే బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా లంచం తీసుకుంటున్న సందీప్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దరఖాస్తుదారుడి వద్ద నుండి రూ.10 వేల లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు.డీఎస్పీ సాంబయ్య మాట్లాడుతూ...అధికారిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి రేపు (శుక్రవారం) ఉదయం వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు పంపుతామని తెలిపారు. ఈ దాడిలో ఇన్స్పెక్టర్లు ఎల్. రాజు, శేఖర్, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.తద్వారా ఏసీబీ అధికారులు నిందితుడి నివాసం, బంధువుల ఇళ్లలో కూడా సోదాలు నిర్వహించారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన ఏఈఓ ఘటనతో మరిపెడ మండలంలోని వ్యవసాయ శాఖలో చలనం నెలకొంది. రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాల్సిన అధికారులు ఇలా లంచం తీసుకోవడం రైతు సమాజంలో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతోంది.

# పెద్దపల్లిలో రోడ్ సేఫ్టీ పనులపై అధికారుల పరిశీలన

## - బస్టాండ్-అయ్యప్ప టెంపుల్ వద్ద రహదారి విస్తరణకు సిద్ధమైన అధికారులు




పెద్దపల్లిటౌన్. నవంబర్ 6(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలో రోడ్ సేఫ్టీ చర్యల అమలులో భాగంగా అధికారులు గురువారం ఉదయం విస్తృత స్థాయి పరిశీలన నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని అయ్యప్ప టెంపుల్ వద్ద రహదారి అభివృద్ధి పనులను మున్సిపల్, ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీస్ శాఖల అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ, ఇటీవల అక్టోబర్ 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో గౌరవ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (%ణజూ%) అధ్యక్షతన బస్టాండ్ వద్ద రహదారి విస్తరణకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.అదే దిశగా, బస్టాండ్ నుంచి అయ్యప్ప టెంపుల్ వరకు రహదారిని వెడల్పు చేసి, ఆర్టీసీ బస్సులకు ఫ్రీ లెఫ్ట్ మార్గం కల్పించడంతో పాటు, కార్లు, మోటార్‌సైకిళ్లు సురక్షితంగా వెళ్లేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రమాదాలు తగ్గించే దిశగా రహదారి నిర్మాణ పనులు అత్యవసరమని, ఇందుకోసం ఈరోజు స్థల పరిశీలన చేపట్టినట్లు వివరించారు.ఈ సందర్భంగా వెంకటేష్ కమిషనర్ మాట్లాడుతూ, త్వరలోనే %=జ% ఉన్నతాధికారులతో చర్చించి, రోడ్ వెడల్పు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. "ప్రజా రక్షణ, రవాణా సౌకర్యం ప్రధాన లక్ష్యం. రహదారి అభివృద్ధి పూర్తయ్యాక ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయి" అని పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్ కిరణ్, గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం, పెద్దపల్లి స్టేషన్ మాస్టర్ కె.ఆర్.రెడ్డి, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ జగదీష్, లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు అధికారులు చేపట్టిన ఈ చర్యలను అభినందిస్తూ, రహదారి విస్తరణ పనులు వేగంగా పూర్తి చేసి పట్టణ ట్రాఫిక్ సమస్యలను తగ్గించాలని కోరుతున్నారు.

# వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## - ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్.




పెద్దపల్లిటౌన్. నవంబర్ 6(ఆకాంక్ష ) : రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసిపి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.పెద్దపల్లి పట్టణంలో టూ వీలర్ ఫోర్ వీలర్ హెవీ వాహనాలు వాహనాదారులు ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వలన ఇతర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున స్థానిక పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కమాన్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోడ్లపై వాహనాలు నిలవడం ద్వారా చాలామంది చూడకుండా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకుగాను అనువైన స్థలాన్ని చూసి ఎవరికి ఇబ్బంది కాకుండా పార్కింగ్ చేయాలని లేకపోతే ఎలాంటి వాహనదారుడైన ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవని తెలియజేశారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన, మైనర్లకు వాహనాలు ఇచ్చిన, వాహనాలకు సరైన పత్రాలు లేకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏసిపి వెంట ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్ధవంతంగా చేపట్టాలి

## - సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
## - పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, నవంబర్-06(ఆకాంక్ష) : ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని, సెప్టిక్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ కోసం స్థానిక పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.ఎస్సీ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులను భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారిపై సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రత్యేకంగా ట్యూటర్లను ఏర్పాటు చేసి బోధన అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ వసతి గృహాలు తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశించారు.ఫ్రీ పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు తమకు కేటాయించిన మండలాల్లోని పాఠశాలలను సందర్శించి సంబంధిత హెడ్ మాస్టర్ మండల అధికారుల సంప్రదిస్తూ విద్యార్థులంతా తప్పనిసరిగా ఫ్రీ పోస్టు మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. సంక్షేమ శాఖ అధికారులంతా సమయ పాలన పాఠశాల విధులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఠానా అనేది ప్రజల న్యాయం కోసం తెరచిన తలుపు కావాలి!

## - ఠానాలో అధికారి ఛాంబర్ ముందు కాపలాదారి లీలలు...!
## - దేవుడి దర్శనానికి పోకముందే బయటే అడ్డుకుంటున్న కాపలాదారి పూజారులు



ఆకాంక్ష ప్రత్యేక ప్రతినిధి : ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం తరచూ చెబుతున్నా కొందరు అధికారులు మరికొందరు వారి సిబ్బంది మాత్రం ఆ ఆదేశాలను పక్కనబెట్టి ప్రజలతో తాము కావాలంటే ఎలా వ్యవహరించాలో అలా వ్యవహరిస్తున్నారు. తాజాగా స్థానిక ఓ పోలీస్ ఠానా పరిధిలో జరిగిన ఒక ఘటన దీనికి నిదర్శనంగా నిలిచింది. ఠానా అధికారి ఛాంబర్ ముందు విధులు నిర్వర్తిస్తున్న ఒక కాపలాదారి ప్రవర్తన స్థానికుల ఆగ్రహానికి గురవుతోంది. ఏ విషయమైనా చెప్పుకోవాలని వచ్చిన వారిని చూడగానే అధికారి బిజీగా ఉన్నారు.ఇప్పుడు లోపలికి వెళ్లరాదు అంటూ అడ్డుకుంటున్నాడు. నిజంగా అధికారి బిజీగా ఉన్నారా లేదా అన్నది తెలియకపోయినా, తానే సొంత నిర్ణయాలు తీసుకుంటున్నట్లుగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దేవుడి ఆలయంలోనైనా దర్శనం కోసం బయటే క్యూలైన్ ఉంటే, ఇక్కడ మాత్రం అధికారిని చూడాలంటే కాపలాదారి అనుమతి తప్పనిసరిగా కావాలనే పరిస్థితి నెలకొంది. అనుమతి లేకుండా అడుగు పెట్టాలన్నా గట్టిగా తిప్పి కొడుతున్న ఆ కాపలాదారి ప్రవర్తనతో కొందరు వృద్ధులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని సమాచారం.మా సమస్య చెప్పుకోవడానికి వచ్చినా లోపలికి అనుమతించట్లేదు. చుట్టుపక్కల వాళ్లకు మాత్రం వీలుగా అనుమతిస్తారు. ఇదేంటో అర్థం కావడం లేదు అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాపలాదారి అధికారి పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తుండటంతో, సాధారణ ప్రజలు భయంతో వెనుతిరుగుతున్నారు. దీంతో సదురు ఉన్నతాధికారికి చెడ్డ పేరు వస్తుందని అపవాదు మూట కట్టుకుంటుంది. ఇప్పటికైనా సదురు ఉన్నతాధికారి వీరిపై కఠినంగా వ్యవహరించకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజల సర్వీస్ కోసం ఉన్న కార్యాలయాలు అక్కడి అధికారుల పని తీరు ప్రజలకు చేరువ కావాలని ఆశిస్తూ%ౌ% కాపలాదారి దురుసు ప్రవర్తనపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలంటూ స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సామాజిక సేవారంగంలో డా. సురభి శ్రీధర్‌కు నంది అవార్డు ప్రదానం






గోదావరిఖని, నవంబర్ 6(ఆకాంక్ష) : సామాజిక సేవారంగంలో విశేష సేవలందించిన డాక్టర్ సురభి శ్రీధర్‌కు ప్రతిష్ఠాత్మక "నంది అవార్డు" లభించింది. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేదలు, నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఆమె కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును అందజేశారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్, ముషీరాబాద్‌లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో బుధవారం రాత్రి ఘనంగా జరిగిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష కృషి చేసిన ప్రముఖులకు జాతీయస్థాయి అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి, సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా డాక్టర్ సురభి శ్రీధర్‌కు నంది అవార్డును ప్రదానం చేశారు.అవార్డు స్వీకరించిన అనంతరం డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడుతూ...మన సంస్థ ద్వారా అనేక మంది నిస్సహాయులకు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం నాకు గర్వకారణం. ఈ అవార్డు నా వ్యక్తిగత గౌరవం కాదు, ఇది మన సేవా బృందం, దాతలు మరియు మాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు.సురభి శ్రీధర్‌కు నంది అవార్డు లభించడంతో పలువురు సామాజిక కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని సురభి శ్రీధర్ వెల్లడించారు.

# భవన నిర్మాణ రంగ కార్మికులకు మరణ ఉపశమన సహాయం పెంపు

## - సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమ లత

పెద్దపల్లి, నవంబర్ 06(ఆకాంక్ష) : భవన నిర్మాణ రంగ కార్మికులకు మరణ ఉపశమన సహాయం పెంపు చేయడం జరుగుతుందని సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భవన, నిర్మాణ రంగ కార్మి కుల రిజిస్ట్రేషన్ కార్డు పొంది ఉన్న కార్మికులకు, ఇదివరకు అందించే ప్రమాద మరణ ఉపశమనం/సహాయం (ఆరు లక్షల రూపాయలు , దహన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయల ను కలిపి మొత్తం పది లక్షల రూపాయలకు, సాధరణ మరణ ఉపశమనం/ సహాయం ఒక లక రూపాయలు, దహన సంస్కారాల ఖర్చు 30,000/-ను కలిపి మొత్తం రెండు లక్షల రూపాయలకు)కు పెంచడం జరిగిందని అన్నారు.ఈ రెండిటిని కేంద్ర భీమా నియంత్రణ అభివృద్ధి అధారిటీ మార్గదర్శకాలు పాటించే మధ్యవర్తి సంస్థ ద్వారా అమలు పర్చడం జరుగుతుంది. భవన, నిర్మాణ రంగ కార్మికుల రిజిస్ట్రేషన్ కార్డు పొంది ఉన్న కార్మికులకు, తెలంగాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందించబడుతున్న వివాహ సహాయం, ప్రసూతి ప్రయోజనాల ద్వారా అందే 30,000/- రూపాయలు పొందుటకు సంబంధిత పత్రాలు జత చేసి, మీ సేవా ద్వారా నిర్ణీత రుసుము చెల్లించి అట్టి దరఖాస్తును సమీప కార్మిక శాఖ కార్యాలయంలో అందించాలని అన్నారు. భవన, నిర్మాణ కార్మికుల చట్టం కింద నిర్వచించిన పనులు చేసుకొను అర్హులైన కార్మికులకు, తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందించబడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదని సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమలత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెడి వాయిసెస్ వైద్య రంగ మ్యాగ్జిన్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లిటౌన్, నవంబర్ 06(ఆకాంక్ష) : మెడి వాయిసెస్ వైద్య రంగ మ్యాగ్జిన్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం సమీకృత కలెక్టరేట్ లోనే తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ , మెడ్ వాయిసెస్ మ్యాగజైన్ కో ఫౌండర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఘరానా చిట్టి మోసగాడు అరెస్ట్

## - అధిక లాభాల మాయాజాలంతో అమాయకుల్ని మోసగించిన హనుమాన్ ప్రసాద్



పెద్దపల్లిటౌన్. నవంబర్ 6(ఆకాంక్ష) : అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి ప్రజలను మోసగించిన ఓ చిట్టి వ్యాపారిని పెద్దపల్లి టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి పట్టణంలోని భరత్‌నగర్‌కు చెందిన ఠాకూర్ హనుమాన్ ప్రసాద్ (తండ్రి: భవానీ ప్రసాద్) అనే వ్యక్తి చిట్టీల పేరుతో ప్రజల వద్ద నుండి నెలసరి మొత్తాలను సేకరించి పెద్ద ఎత్తున మోసం చేసినట్లు వెల్లడైంది.సుమారు 40 మందికి పైగా బాధితులు ఈ వ్యాపారికి తమ కష్టార్జిత డబ్బులు అందజేసినట్లు సమాచారం. ప్రతి నెలా చిట్టి నిధుల పేరుతో డబ్బులు తీసుకుంటూ చివరికి వారికి లాభాలు ఇవ్వకపోగా, డబ్బులు అడిగిన వారికి బెదిరింపులు, హింసాత్మక ప్రవర్తన చూపినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గత డిసెంబర్ నెల నుంచి పరారీలో ఉన్న హనుమాన్ ప్రసాద్ కోసం పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆ బృందం ఆధ్వర్యంలో నిందితుడిని గురువారం పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం అతనిని గౌరవ మేజిస్ట్రేట్ ముందు రిమాండ్‌కి హాజరుపరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు.ఈ మోసపూరిత వ్యాపారానికి సంబంధించిన మరిన్ని బాధితులు ఉన్న అవకాశం ఉన్నందున, పోలీసులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని పౌరులను కోరారు. "చిట్టీ మోసాలకు పాల్పడిన వారెవరైనా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది," అని పోలీసులు హెచ్చరించారు.

**పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ హెచ్చరిక:**

"ఇంకా ఈ వ్యక్తి చేత మోసపోయిన వారు ఉన్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతు మృతి

గోదావరిఖని. నవంబర్ 6(ఆకాంక్ష) : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ 3వ తేదీ ఉదయం 9:50 గంటల సమయంలో బైక్‌పై వెళ్తున్న రౌతు రాజన్న (56), తండ్రి పాపయ్య, వృత్తిరీత్యా ఎల్‌ఐసీ ఏజెంట్, మంచిర్యాల పట్టణానికి చెందిన వ్యక్తి. అతను %+వీ% ఆఫీస్ టర్నింగ్ వద్దకు చేరుకున్న సమయంలో గుర్తు తెలియని వాహనం అతని బైక్‌ను ఢీకొట్టి అక్కడి నుంచి పరారైంది. ఈ ప్రమాదంలో రాజన్న తీవ్రంగా గాయపడ్డాడు. సహాయకులు వెంటనే అతనిని కరీంనగర్ భద్రకాళి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం (నవంబర్ 6) 3 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ సంఘటనపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ ఎల్.భూమేష్ తెలిపారు. గుర్తు తెలియని వాహనాన్ని వెతికేందుకు పోలీసులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.మృతుడి మరణంతో కుటుంబ సభ్యుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సింగరేణిలో పేరుకుపోయిన కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - కొత్తగూడెం ఏరియాలో అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్స్ నందు ఏఐటీయూసీ మెమొరాండం

## - నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపు



కొత్తగూడెం, నవంబర్ 06 (ఆకాంక్ష) : సింగరేణిలో పేరుకుపోయిన కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కమిటీల పేరు మీద కాలయాపన చేయవద్దని కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం ఏరియాలో అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్స్ నందు ఏఐటీయూసీ మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా మెడికల్ బోర్డు ఆరు నెలల నుంచి నిర్వహించకపోవడం వల్ల కార్మికులు అనారోగ్య కారణాల వల్ల ఉ ద్యోగం చేయలేకపోవడంతో ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. సొంత ఇంటి పథకం అమలు చేయాలని, మారుపేర్ల మీద ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరించి వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. అలవెన్స్‌ల మీద విధిస్తున్న ఇన్కమ్ ట్యాక్స్ కోల్ ఇండియాలో మాదిరిగా యాజమాన్యమే భరించాలని కోరారు.అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా 150 మస్టర్ల సర్కులర్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని, మెడికల్ అన్‌ఫిట్ అయ్యి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగం కల్పించాలన్నారు. వీకే కోల్ మైన్ పర్మినెంట్ ఉద్యోగాలతోనే నడిపించాలని, ఈ డిమాండ్లను యాజమాన్యం త్వరగా స్పందించి పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కార్మికులందరూ ఆందోళనలకు సిద్ధంగా ఉండాలని, నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు.కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్స్ నందు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్, సందబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శిలు హుమాయూన్, మధుకృష్ణ, కమల్, ఏం ఆర్ కే ప్రసాద్, సురేందర్, సౌజన్య, సీనియర్ నాయకులు రాజాలపూడి సాంబమూర్తి, బండి వెంకటరమణ, కర్రు రమేశ్, మెంగన్ రవి, కోటి, మురళి, గుమ్మడి మురళి, మాచర్ల శ్రీనివాస్, ఓం ప్రకాశ్, సుబ్రమణ్యం, వినయ్, లిఖిత్, గావిని నాగరాజు, రాజేశ్, సురేశ్, సాగర్, కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

# రైలుకింద పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

బెల్లంపల్లి,నవంబర్ 6 (ఆకాంక్ష): బెల్లంపల్లి పట్టణ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వివాహం విషయంలో కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం ఉదయం బెల్లంపల్లి%-%రేచిని రైల్వే స్టేషన్ల మధ్యలో ఈ విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీకి చెందిన సిలువేరు రవితేజ (28) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా హైదరాబాద్‌లో పనిచేస్తున్నాడు. కొద్ది రోజులుగా కుటుంబంలో వివాహ సంబంధ విషయంపై విభేదాలు నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన రవితేజ గురువారం తెల్లవారుజామున బెల్లంపల్లి%-%రేచిని మధ్య రైల్వే పట్టాలపైకి వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు సమాచారం ఇవ్వడంతో జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై మహేందర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ కెంసారం సంపత్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రవితేజ మృతి కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.పోలీసులు కేసును అన్ని కోణాల్లో విచారిస్తున్నట్లు సమాచారం.

# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే

## - బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరిస్తాం

## - హన్మకొండ అంబేద్కర్ విగ్రహం నందు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష

## - బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్




హన్మకొండ,నవంబర్ 06(ఆకాంక్ష న్యూస్): జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం హన్మకొండలో అంబేద్కర్ జంక్షన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని, అన్ని రంగాలను శాశిస్తూ, బీసీలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు మాత్రం అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోతున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే, మద్దతునిచ్చిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తూ, బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించి బిజెపికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు లేని వర్గం అంటూ ఏదీ లేదన్నారు. దగాపడ్డ బీసీలు దండు కట్టే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ వెల్లడించారు. డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు..కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ రోజు కార్యక్రమంనికి లంబాడి హక్కుల పోరాట సమతి, ఎమ్మార్పీఎస్ మద్దత్తు తెలిపారు... ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ మహిళా నాయకురాలు తమ్మేలా శోభరాణి, మాదం పద్మజదేవి, తెల్ల సుగుణ, హైమావతి, కిషోర్ బీసీ జేఏసీ జిల్లా నాయకులు బచ్చు ఆనందం, దాడి రమేష్ యాదవ్, గొట్టే మహేందర్, డా. ఒడితల రాము, తంగళ్లపెల్లి రమేష్, పంజల మధు గౌడ్, జ్ఞానేశ్వర్, రజనీకాంత్, పొన్నం సంపత్, చాగంటి రమేష్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా:ట్రస్మా జనగామ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జనగామ టౌన్:నవంబర్:06(ఆకాంక్ష న్యూస్):జనగామ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్( ట్రస్మా)2025-27 సంవత్సరానికి గాను రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శిగా రాపాక విజయ్ కోశాధికారిగా పెన్నేటి ఉపేందర్ రెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.





# "నా ముగ్గురు కూతుళ్లు నాకు పంపిన జీతమా ఇది"

రంగారెడ్డి జిల్లా/చేవెళ్ల,నవంబర్ 06(ఆకాంక్ష న్యూస్): చేవెళ్ల బస్సు ప్రమాదంలో ముగ్గురు కూతుళ్లను కోల్పోయి, నష్ట పరిహారం తీసుకుంటూ కంటతడి పెట్టిన తండ్రి ఎల్లయ్య గౌడ్ . ముగ్గురు కూతుళ్లకు ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున, రూ.21 లక్షల చెక్కు అందించిన ప్రభుత్వం నష్ట పరిహారం అందుకుంటూ నా రెండో కూతురు ఉద్యోగం చేస్తూ నెలకు రూ.60 వేలు సంపాదించేది, ఇప్పుడు ముగ్గురు కలిసి నాకు పంపించిన జీతమా ఇది అంటూ రోదించిన తండ్రి..

# వరంగల్లో మల్టీ లెవెల్ పార్కింగ్



వరంగల్ కాజీపేట, నవంబర్ 6(ఆకాంక్ష న్యూస్): వరంగల్ నగరంలో పార్కింగ్ పరిష్కారం చూపుతూ అధికారులు భద్రకాళి ఆలయం ఎదురుగా ఉన్న 3 ఎకరాల స్థలంలో 20 కోట్ల వ్యయంతో 5 అంతస్తుల మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు కు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ పార్కింగ్ ఒకేసారి 600 కార్లు నిలిపేందుకు వీలు కల్పించనున్నారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ కెబిఆర్ పార్క్ సమీపంలో ఇలాంటి పార్కింగ్ ఇప్పటికే అందుబాటులో ఉంది. అదే తరహాలో వరంగల్లో పార్కింగ్ సదుపాయం కల్పించేందుకు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ.

# అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జిల్లా జేఏసీ నిరసన



ములుగు జిల్లా/ములుగు ,నవంబర్ 06(ఆకాంక్ష న్యూస్): జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా బీసీ ,జేఏసి కమిటీ ఆధ్వర్యంలో బ్లాక్ బ్యాడ్జితో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం బీసి జేఏసి ,వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మరియు జిల్లా చైర్మన్ మంజుల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బీసీలకు 42 % రిజర్వేషన్ అమలు చేయాలని 9వ షెడ్యూల్లో చేర్చాలని రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు వచ్చే పార్లమెంటు సమావేశంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు 42% కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని మాట్లాడుతు, అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జిల్లా జేఏసీ నిరసన . ములుగు జిల్లాబీ/ ములుగు జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా%దీ జబీజీ ూజ%బీ కమిటీ ఆధ్వర్యంలో బ్లాక్ బ్యాడ్జితో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం %దీజబీ జీూజ%బీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మరియు జిల్లా చైర్మన్ మంజుల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ వచ్చేస్తా ఎన్నికలలో బీసీలకు 42 % రిజర్వేషన్ అమలు చేయాలని 9వ షెడ్యూల్లో చేర్చాలని రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు వచ్చే పార్లమెంటు సమావేశంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు 42% కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని మాట్లాడారు.

# వీరులకి మరణం లేదు,వారు, ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా నిలుస్తారు

## – సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



వరంగల్ జిల్లా/నర్సంపేట, నవంబర్ 06(ఆకాంక్ష న్యూస్): సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ రాష్ట్ర కమిటీ నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలను జరపండి పిలుపులో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు గట్టి కృష్ణ అధ్యక్షతన ఖానాపురం మండల కేంద్రంలోని అశోక్ నగర్ కామ్రేడ్ మురళి స్తూపం వద్ద, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు జెండా ఎగురువేయడం జరిగింది.


ఈ కార్యక్రమానుద్దేశించి ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్,ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ, భూమికోసం భూక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం ఎందరో వీరులు దీరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని మననం చేసుకుంటూ,వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని పిలుపునిచ్చారు. అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను క్రూకటి వేళ్ళతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది విప్లవ వీర కిశోరాలు నేల రాలేరని,వారి త్యాగాలను వెలకట్టలేనిమని నూతన సమాజం కోసం అమరులు చూపిన త్యాగాల బాటలో పునరక్కీతం కావాలని అన్నారు.గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టేన చరిత్ర విప్లవకారులదని,వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు. కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి తరిమిల నాగిరెడ్డి కొల్లా వెంకయ్య చారు మజుందార్ వీరితో పాటు కాచనపల్లిలో ఐదుగురు కామ్రేడ్స్ మరియు అనేకమంది మెరికల్ లాంటి కామ్రేడ్స్ నక్సల్ బరి శ్రీకాకుళం మూషహరి గోదావరి లోయ ప్రతిఘటన అనేక పోరాటాలలో అసువులొడ్డి అమరులయ్యారని అన్నారు. కామ్రేడ్ మురళి రోల్లగడ్డ అడవుల్లో రాజ్యాహంకార ప్రతి కగా అతి దారుణంగా రాజ్యం పోలీసు గుండాల ముఠాలు బూటకపు ఎన్కౌంటర్ చేయడం జరిగింది. కామ్రేడ్ మురళి మరియు అమరుల త్యాగాలను పునికి పుచ్చుకొని,వారి ఆశయ సాధనలో ప్రయాణించాలని,అప్పుడు మాత్రమే వారికి నిజమైన వారసులుగా ఉంటామని గుర్తుచేశారు,గోదావరి పరివాహక ప్రాంతంలో త్యాగాలతో అమరులైన విప్లవ వీరులు ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా వెలుగొందుతారని అన్నారు. ఈ కార్యక్రమం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు గుర్రం అజయ్,భద్రాజి,బిక్షపతి, పానీ,పూలక్క, ఉప్పాలన్న, దేవి,మోహన్, రఘు,సాంబన్న, వెంకట్ రెడ్డి, యాకమ్మ, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యంతో డీఆర్డిఏ మరియు మండల విద్యాశాఖ



ములుగు జిల్లా/వాజేడు, నవంబర్ 06(ఆకాంక్ష న్యూస్): వాజేడు మండలం మండల సమైక్య ఆఫీస్ విద్యాశాఖ మరియు డీఆర్డిఏ సమన్వయంతో సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యంతో మండల విద్యాధికారి,తేజవత్ వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతన మహిళా సంఘాలకు రిసోర్స్ పర్సన్స్ లతో ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉల్లాస్ మరియు టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణ బాబు గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనివార్య కారణాల వల్ల చదువుకు దూరమైనటువంటి పెద్దవారిని మరియు మహిళలను మరలా చదువు వైపు ప్రోత్సహించి దీని ద్వారా వయోజనులను వృద్ధిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేసారు. ఎంఈఓ గారు మాట్లాడుతూ మహిళల్లో అక్షర జ్యోతులు వెలిగించాలని ప్రభుత్వం సంకల్పించింది నిరక్షరాస్యత నిర్మూలన అర్ధంతరంగా చదువు మానేసిన వారికి విద్యను అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ చేశాయని తెలియజేశారు వాజేడు మండలంలో లెర్నర్స్1449, వాలంటీర్స్177 మందిని గుర్తించి మ్యాచింగ్ బ్యాచ్ చేసి ఒక వాలంటరీకి 10 పదిమంది లెర్నర్సను విభజన చేసి విద్యను అందించే విధంగా కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది .అదే విధంగా ఏపిఎం సతీష్ గారు మాట్లాడుతూ మండలంలో సంపూర్ణ అక్షరాస్ట ఆశయంగా ప్రత్యేక కార్యచరణతో మండల నిరక్ష రాశులను గుర్తింపును చేపడతామని ఈ ప్రక్రియను మండల విద్యాశాఖ తో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖల సహకారంతో ముందుకు వెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు గారు మరియు మండలం విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు గారు, ఏపిఎం సతీష్ గారు ,సిఆర్పిఎస్ రాజేశ్వరి,సునీతలు మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, సత్యనారాయణ, అకౌంటెంట్ భవానిలు మరియు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని పంచాయతీ అధికారులు...!



మండల కేంద్రంలో పవిత్ర పుణ్యక్షేత్రం ఉండడంతో పారిశుధ్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టవలసి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ కూడా అవసరం అటువంటి ప్రాంతంలో సమయానికి అధికారులు రాకపోవడం చాలా బాధాకరమైన విషయం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.సమయపాలన పాటించని పంచాయతీ అధికారులు...! బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని సోమిరెడ్డిపల్లి సచివాలయం 1 లో సమయం 10:34 అవుతున్న అధికారులు రాకపోవడం దేనికి నిదర్శనం. మండల కేంద్రంలో పవిత్ర పుణ్యక్షేత్రం ఉండడంతో పారిశుధ్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టవలసి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ కూడా అవసరం అటువంటి ప్రాంతంలో సమయానికి అధికారులు రాకపోవడం చాలా బాధాకరమైన విషయం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.





# కాళేశ్వరం జోన్ క్రీడా పోటీ లు ప్రారంభం

ములుగు జిల్లా/జాకారం ,నవంబర్ 06(ఆకాంక్ష న్యూస్): జాకారం గ్రామంలోని సాంఘీక సంక్షేమ గురుకుల మైదానం లో కాళేశ్వరం జోన్ లో క్రీడా పోటీలను అదనపు కలెక్టర్ మహేందర్ జీ ప్రారంభించారు ,పదకొండు గురుకుల పాఠశాల నుండి 935 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఇందులో కబడ్డీ ,హ్యాండ్ బాల్ ,ఖో ఖో , వాలీబాల్,పుట్ బాల్ ,అద్లెటిక్స్ ,చెస్ , క్యారం ,క్రీడలు జరుగుతాయి ఈ క్రీడలు 8వ తేదీ వరకు జరుగనున్నాయి.

# రేషన్ షాపులో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన బియ్యంలో 2 కిలోలు కోత విధిస్తున్న రేషన్ డీలర్లు



హైదరాబాద్/కూకట్ పల్లి ,నవంబర్ 06(ఆకాంక్ష న్యూస్): హైదరాబాద్–కూకట్పల్లి పరిధిలోని లక్కీ బార్ సమీపంలో ఉన్న రేషన్ షాపు(3384091)లో లబ్ధిదారులకు 24 కిలోల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, కేవలం 22 కిలోలు మాత్రమే ఇస్తున్న రేషన్ డీలర్ ఇదేంటని ప్రశ్నించగా, మేము అలాగే ఇస్తాము, నచ్చకపోతే తీసుకోకు అంటూ సమాధానమిచ్చిన రేషన్ డీలర్..

# రైతులు పండించిన పత్తి కొనుగోళ్లకు సీసీఐ పెట్టిన షరతులు ఉపసంహరించుకోవాలి

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రాజం డిమాండ్




హన్మకొండ,నవంబర్ 06(ఆకాంక్ష న్యూస్): జిల్లాలో రైతులు పండించిన పత్తి పంట కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( %జజ×% ) పెట్టిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదునూరి వెంకట్రాజం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు హన్మకొండ బాలస ముద్రం లోని సంఘం జిల్లా కార్యాలయం లో మునిగాల భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఒక ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి పంట ను మాత్రమే కొనుగోలు చేస్తామనే సీసీఐ నిర్ణయం వల్ల కష్టపడి పండించిన మిగ తా పంటను అడ్డికి పావుశేరు రీతిన మద్యదళారీలకు అమ్ముకొనాల్సి వస్తోం దని అన్నారు. మధ్య దళారీల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉన్నదని అన్నా రు. ప్రభుత్వం రైతుల పక్షమో– వ్యాపారు ల పక్షమో చెప్పాలని వెంకటరాజం డి మాండ్ చేశారు.వ్యాపారులకు మేలు చేసి రైతులకు అన్యాయం చేసే ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందుకు చొర వ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశం లో సంఘం జిల్లా నాయకులు కొట్టేపాక రవి, అల్వాల రాజు, దొమ్మటి ప్రవీణ్ , మాదాసి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## రోడ్డు పక్కన కనబడే ఈ పువ్వు సాధారణమైనది కాదు..బీపీ, షుగర్,క్యాన్సర్,గుండె జబ్బులకి చెక్ పెట్టే సంజీవని!



సాధారణంగా పల్లెటూర్లలో రోడ్ల పక్కన కూడా బిళ్ళ గన్నేరు పువ్వులు కనబడుతుంటాయి. పెరట్లో, గుడి ప్రాంగణంలో, దారి పక్కన ఇలా ఎక్కడ చూసినా తన నిరాడంబరమైన అందంతో మనల్ని పలకరించే మొక్క బిళ్ళ గన్నేరు. తెలుపు, గులాబీ రంగుల్లో ఏడాది పొడవునా విరబూసి కంటికింపుగా కనిపించే ఈ పువ్వులను సాధారణంగా అలంకారానికి మాత్రమే ఉపయోగిస్తుంటాం. అయితే ఈ చిన్న పువ్వులో దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఆయుర్వేదంలో దీనిని సతత హరిత అని పిలుస్తారు, అంటే ఎల్లప్పుడూ పచ్చగా ఉండేదని అర్థం. పేరుకు తగ్గట్టే ఇది మన ఆరోగ్యానికి నిత్యం మేలు చేసే ఒక సంజీవని. మధుమేహానికి దివ్యౌషధం మారుతున్న లైఫ్ స్టైయిల్ వల్ల ప్రస్తుతం చాలామంది షుగర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసిందే. మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ క్యాపిటల్ గా కూడా పిలుస్తారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మధుమేహ రోగులుయ మన దేశంలో ఉన్నారు. బిళ్ళ గన్నేరు పువ్వులు షుగర్ వ్యాధిగ్రస్తులకు ఒక వరం లాంటివి. ఇందులో ఉండే విన్‌బ్లాస్టిన్, విన్‌క్రిస్టిన్ వంటి ప్రత్యేక ఆల్కలాయిడ్లు, క్లోమ గ్రంథిని ఉత్తేజపరిచి ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ ఉదయాన్నే నాలుగైదు తాజా పువ్వులను నమలడం లేదా వాటి రసాన్ని తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ లో ఉంటాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటుంది బిళ్ళ గన్నేరు మొక్కలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని అనేక పరిశోధనల్లో తేలింది. ఇందులోని కొన్ని ప్రత్యేక సమ్మేళనాలు ప్రమాదకరమైన క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. అయితే ఇది క్యాన్సర్ కు పూర్తి నివారణ అని భావించకూడదు.. కేవలం నివారణ చర్యగా, డాక్టర్ సలహాతో మాత్రమే దీనిని పరిగణించాలి. రక్తపోటును నియంత్రిస్తుంది హై బీపీ సమస్యతో బాధపడేవారికి బిళ్ళ గన్నేరు పువ్వుల కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఇది రక్తనాళాలకు విశ్రాంతినిచ్చి, రక్త ప్రసరణను సులభతరం చేస్తుంది. దీంతో గుండెపై భారం తగ్గి, గుండె జబ్బుల ముప్పును దూరం చేస్తుంది. చర్మ సౌందర్యానికి, గాయాలకు సంరక్షణ దీని ఆకులు, పువ్వులలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకుల పేస్ట్ ను గాయాలు, పుండ్లు, దురద, తామర, మొటిమల వంటి చర్మ సమస్యలపై రాయడం వల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గి, అవి త్వరగా మానుతాయి. జీర్ణవ్యవస్థను పటిష్టం చేస్తుంది అజీర్తి, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. బిళ్ళ గన్నేరు పువ్వులతో చేసిన కషాయం తాగితే మంచి ఫలితం ఉంటుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించి, జీర్ణశక్తిని పెంచుతుంది. మానసిక ప్రశాంతతకు తోడ్పడుతుంది ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలకు దీని సువాసన చక్కని పరిష్కారం చూపుతుంది. దీని పువ్వుల నుండి తీసిన నూనెను అరోమాథెరపీలో వాడతారు. దీని వాసన మనసును ప్రశాంతపరిచి హాయిగా నిద్ర పట్టేలా చేస్తుంది.

ఎలా ఉపయోగించాలి? కషాయం: నాలుగైదు పువ్వులు, కొన్ని ఆకులను నీటిలో వేసి మరిగించి వడగట్టి తాగవచ్చు. పేస్ట్: ఆకులు, పువ్వులను మెత్తగా నూరి చర్మంపై ప్రభావిత ప్రాంతంలో పూయాలి. రసం: తాజా పువ్వుల రసాన్ని తీసి కొద్దిగా తేనెతో కలిపి తీసుకోవచ్చు. ఈ జాగ్రత్తలు తప్పనిసరి గర్భిణులు, పాలిచ్చే తల్లులు దీనికి దూరంగా ఉండాలి. మోతాదుకు మించి వాడితే వాంతులు, తలతిప్పడం వంటి సమస్యలు రావచ్చు. ఏ ఆరోగ్య సమస్యకైనా సొంత వైద్యం ప్రమాదకరం. ఆయుర్వేద నిపుణులు లేదా డాక్టర్ల సలహా తీసుకున్నాక దీనిని వాడాలి.

## పొడిపొడిగా,టేస్టీగా రాగి సేమియా పులావ్..






రాగులు లేదా రాగి పిండి ఉపయోగించి చేసే ఏ వంటకమైనా ఆరోగ్యానికి బోలెడు మేలు చేస్తుంది.రాగి అనేది ప్రాచీన కాలం నుండి భారతదేశంలో పండిస్తున్న ఒక ధాన్యం. దీనిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇందులో ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే మీరు ఇప్పటిదాకా అనేక రకాల పులావ్ లు తిని ఉంటారు కానీ రాగి పులావ్ ఎప్పుడైనా తిన్నారా?రాగి సేమియా పులావ్ అనేది రుచికరమైన,ఆరోగ్యకరమైన వంటకం. ఇది సంప్రదాయ వంటకాలకు ఒక కొత్త రుచిని జోడిస్తుంది. దీనిని ఉదయం అల్పాహారంగా, మధ్యాహ్న భోజనంగా లేదా రాత్రి తేలికపాటి ఆహారంగా తీసుకోవచ్చు. ఈ పులావ్ పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ నచ్చేలా ఉంటుంది. రాగి పులావ్ ని మీ ఇంట్లోనే ఈజీగా ఎలా తయారుచేపుకోవాలో ఇక్కడ చూడండి. రాగి సేమియా పులావ్ తయారీకి కావాల్సిన పదార్థాలు -రాగి సేమియా: 1 కప్పు (200 గ్రాములు) -నీరు: 2 కప్పులు -నూనె/నెయ్యి: 2 టేబుల్‌స్పూన్లు -ఆవాలు: 1/2 టీస్పూన్ -శెనగపప్పు: 1 టీస్పూన్ -మినపప్పు: 1 టీస్పూన్ -వేరుశెనగలు: 2 టేబుల్‌స్పూన్లు -పచ్చిమిర్చి: 2-3 -ఉల్లిపాయ: 1 -కరివేపాకు: కొన్ని రెబ్బలు -అల్లంవెల్లుల్లి పేస్ట్: 1 టీస్పూన్ -క్యారెట్: 1 -బీన్స్: 5-6 -బఠానీలు: 1/4 కప్పు -క్యాప్సికమ్: 1/2 కప్పు -టొమాటో: 1/2 కప్పు -ఉప్పు: రుచికి సరిపడా -పసుపు: 1/4 టీస్పూన్ -గరం మసాలా: 1/2 టీస్పూన్ -నిమ్మరసం: 1 టేబుల్‌స్పూన్ -కొత్తిమీర: కొద్దిగా

తయారీ విధానం -ముందుగా ఒక బాండీని పొయ్యి మీద పెట్టి మీడియం మంట మీద వేడి చేయండి. అందులో రాగి సేమియా వేసి నూనె లేకుండానే 2-3 నిమిషాల పాటు లేదా లేత గోధుమ రంగు వచ్చేవరకు, మంచి సువాసన వచ్చేవరకు వేయించండి. ఇది సేమియా అతుక్కోకుండా విడివిడిగా ఉండటానికి సహాయపడుతుంది. -వేయించిన సేమియాను ఒక ప్లేట్ లోకి తీసి పక్కన పెట్టుకోండి. -అదే బాండీలో 2 టేబుల్‌స్పూన్ల నూనె లేదా నెయ్యి వేసి వేడి చేయండి. నూనె వేడెక్కిన తర్వాత ఆవాలు వేసి అవి చిటపటమన్న తర్వాత శనగపప్పు, మినపప్పు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి. -వేయించిన వేరుశెనగలు వేసి ఒక నిమిషం పాటు వేయించి తీసేయండి. ఇప్పుడు తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి, ఉల్లిపాయలు మెత్తబడేవరకు వేయించండి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు 1 నిమిషం పాటు వేయించండి. -తర్వాత అందులో తరిగిన క్యారెట్, బీన్స్, బఠానీలు వేసి 2-3 నిమిషాలు వేయించండి. పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపండి. కావాలనుకుంటే ఈ దశలో తరిగిన క్యాప్సికమ్, టొమాటో కూడా వేసి మరో నిమిషం పాటు వేయించండి. -వేయించిన కూరగాయల మిశ్రమంలో 2 కప్పుల నీరు పోసి బాగా కలపండి. నీరు మరిగే వరకు మంటను పెంచండి. -నీరు మరగడం ప్రారంభించిన తర్వాత నెమ్మదిగా వేయించిన రాగి సేమియాను వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతూ ఉండండి. -మంటను తగ్గించి మూత పెట్టి 5-7 నిమిషాల పాటు లేదా సేమియా నీటిని పూర్తిగా పీల్చుకొని, మెత్తగా ఉడికే వరకు ఉడికించండి. మధ్యమధ్యలో అడుగు అంటకుండా కలుపుకుంటుండండి. -సేమియా ఉడికిన తర్వాత కావాలంటే 1/2 టీస్పూన్ గరం మసాలా వేసి కలపండి. పొయ్యి ఆపి 5 నిమిషాలు మూత పెట్టి ఉంచండి. ఇది సేమియా పూర్తిగా ఉడకడానికి సహాయపడుతుంది. -చివరగా నిమ్మరసం, తరిగిన కొత్తిమీర వేసి బాగా కలపండి. అంటే రాగి సేమియా పులావ్ రెడీ. వేయించిన వేరుశెనగలతో గార్నిష్ చేసి వేడివేడిగా సర్వ్ చేసుకోవడమే.

## టీ తాగుతూ,సినిమా చూస్తూ,కబుర్లు చెప్పుకుంటూ తినడానికి బెస్ట్ స్నాక్ ఇదే..క్రిస్పీగా ఎలా చేసుకోవాలంటే



నిమ్కీ తయారీకి కావాల్సిన పదార్థాలు -మైదా పిండి -బియ్యం పిండి -డాల్డా -వాము -ఉప్పు -నీరు: అవసరమైనంత (పిండి కలపడానికి) -వేయించడానికి నూనె: సరిపడినంత

నిమ్కీ తయారీ విధానం -ముందుగా ఒక పెద్ద గిన్నెలో పావు కేజీ మైదా పిండి,50 గ్రాముల బియ్యం పిండి,1 టీస్పూన్ నలిపిన వాము, 4 టేబుల్ స్పూన్ల కరిగించిన డాల్డా, రుచికి సరిపడా ఉప్పు వేసి బ్రెడ్ పొడిలా అయ్యేదాకా బాగా కలపండి. తర్వాత తగినన్ని నీళ్లు పోసుకొని గట్టిగా కలుపుకోండి. పిండిని బాగా పిసికి బౌల్ మీద మూతపెట్టి అరగంట సేపు వదిలేయండి.

-తర్వాత పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకోండి. ప్రతి ఉండను తీసుకుని, దానిని సన్నగా, చపాతీలా ఒత్తుకోండి. ఓ గుడ్డ మీద ఎక్కువగా పొడి పిండి చల్లుకొని దాని మీద కలిపిన పిండి ముద్ద పెట్టి పలచగా వత్తుకోవాలి. -తర్వాత వత్తుకున్న దాన్ని డైమండ్ షేపులో చిన్న చిన్నవిగా చాకుతో కట్ చేసుకోండి. దానిమీద కొంచెం పొడి పిండి చల్లుకోండి. -ఒక కడాయిలో వేయించడానికి సరిపడా నూనె పోసి వేడి చేయండి. నూనె వేడెక్కిన తర్వాత సిద్ధం చేసుకున్న నిమ్కీలను జాగ్రత్తగా నూనెలో వేయండి. ఒకేసారి ఎక్కువ నిమ్కీలను వేయకుండా, చిన్న బ్యాచ్ లుగా వేయండి. -నిమ్కీలను బంగారు రంగు వచ్చేవరకు, అవి క్రిస్పీగా మారేవరకు వేయించండి. తక్కువ మంటపై వేయించడం వల్ల నిమ్కీలు లోపల వరకు బాగా ఉడికి, క్రిస్పీగా అవుతాయి. -వేయించిన నిమ్కీలను టిష్యూ పేపర్ ఉన్న ప్లేట్ లోకి తీసుకోండి, తద్వారా అదనపు నూనె గ్రహించబడుతుంది. -పూర్తిగా చల్లారిన తర్వాత నిమ్కీలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేయండి. ఇవి సుమారు 2-3 వారాల వరకు తాజాగా ఉంటాయి.

## ఈ గంజి తాగితే..కడుపులో విషపదార్ధాలన్నీబయటకి, ఈజీగా బరువు తగ్గొచ్చు..ఎలా చేసుకోవాలంటే

ప్రస్తుతం బరువు పెరగడం అనేది ఒక పెద్ద సమస్యగా మారింది. బరువు తగ్గేందుకు మనం చేసే ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. కఠినమైన వ్యాయామాలు, ఖరీదైన డైట్ లు అంటూ ఎన్నో దారులు వెతుకుతాం. అయితే మన వంటింట్లోనే దాగి ఉన్న ఒక అద్భుతమైన పరిష్కారం గురించి మీకు తెలుసా? అదే మునగాకు గంజి. ఇది కేవలం బరువు తగ్గించడానికే కాదు, శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే ఒక శక్తివంతమైన పానీయం. ఆకుకూరల రారాజుగా పిలవబడే మునగాకు పోషకాల గని. దీనిని మన ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా, ఉదయం పూట ఈ మునగాకు గంజిని తాగితే శరీరంలోని విషపదార్థాలు (చెడు నీరు), పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతాయి. జీవక్రియ రేటు పెరిగి, బరువు తగ్గే ప్రక్రియ వేగవంతం అవుతుంది. వారానికి కనీసం మూడుసార్లు ఈ గంజిని తీసుకుంటే మీ శరీరంలో తేడాను మీరే గమనిస్తారు. ఈ గంజిని తయారు చేయడం చాలా సులభం. బ్యాచిలర్స్ కూడా ఈజీగా చేసుకునే రెసిపి ఇది. రుచికరమైన, ఆరోగ్యకరమైన ఈ మునగాకు గంజిని ఎలా తయారు చేసుకోవాలో చూసేద్దాం. మునగాకు గంజి తయారీకి కావలసిన పదార్థాలు -బియ్యం - 1 కప్పు -పెసరపప్పు - 1/4 కప్పు -తాజా మునగాకు - ఒక పెద్ద గుప్పెడు -జీలకర్ర - 1 టీస్పూన్ -మిరియాలు - 1/2 టీస్పూన్ -మెంతులు - 1/4 టీస్పూన్ -చిన్న ఉల్లిపాయలు - 4 -నీరు - 5 కప్పులు -ఉప్పు - రుచికి సరిపడా తయారీ విధానం -ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి అరగంట పాటు నానబెట్టుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో పెసరపప్పు వేసి మంచి సువాసన వచ్చేదాకా వేయించాలి. -ఇప్పుడు ప్రెషర్ కుక్కర్‌ను స్టవ్ మీద పెట్టి నానబెట్టిన బియ్యం, వేయించిన పెసరపప్పును అందులో వేయాలి. ఇందులోనే శుభ్రం చేసుకున్న మునగాకులు, జీలకర్ర, దంచిన మిరియాలు, మెంతులు, చిన్న ఉల్లిపాయలు వేయాలి. ఐదు కప్పుల నీరు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. -కుక్కర్ మూత పెట్టి 4-5 విజిల్స్ వచ్చే వరకు మీడియం మంటపై ఉడికించాలి. -ప్రెషర్ పూర్తిగా పోయిన తర్వాత మూత తీసి ఒక గరిటతో మెత్తగా కలుపుకోవాలి. గంజి మరీ చిక్కగా అనిపిస్తే కొద్దిగా వేడినీళ్ళు పోసి కావలసిన విధంగా పల్చగా చేసుకోవచ్చు. అంతే వేడివేడి మునగాకు గంజి రెడీ.

# సినిమా న్యూస్



## మనసుకు నచ్చినవాడితో పెళ్లి కాకుండానే.. మలైకా కామెంట్



స్వేచ్ఛగా జీవించడంపై నిరభ్యంతరంగా మాట్లాడటంలో ఎప్పుడూ ముందుంటుంది మలైకా అరోరా. మాజీ భర్త ఆర్బాజ్ ఖాన్ నుంచి విడిపోయిన మలైకా అరోరా తన కంటే వయసులో చిన్నవాడైన అర్జున్ కపూర్ తో సహజీవనం చేసిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరూ కలిసి బహిరంగంగా షికార్లు చేసారు. అతడితో తన శృంగార జీవితం చాలా బావుందని కొన్నిసార్లు మలైకా బహిరంగంగా అంగీకరించారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో మలైకా చేసిన వ్యాఖ్యలు దుమారంగా మారాయి. ప్రతి వ్యక్తికి తన జీవితాన్ని తన ఇష్టానుసారం జీవించే హక్కు ఉంది. మనసుకు నచ్చినవాడితో శృంగారం చేయడం తప్పేమీ కాదు. దీనికి పెళ్లి కావాల్సిన అవసరం లేదు. ఎంత స్వేచ్ఛగా జీవించాము అన్నదే ముఖ్యం.. అని మలైకా వ్యాఖ్యానించారు. అయితే మలైకా ఇలాంటి విషయాలను పబ్లిగ్గా మాట్లాడటం సరికాదని పలువురు సూచిస్తున్నారు. మనసులోని మాటను బోల్డ్ గా మాట్లాడేయడం మలైకా ఎప్పుడూ వెనకాడదు. తన జీవితంలో ప్రతి చర్యా ఎంతో స్వేచ్ఛతో ముడిపడి ఉంది. 30 ఏళ్ల కుర్రాడితో మళ్లీ డేటింగ్? మలైకా అరోరా అర్జున్ కపూర్ నుంచి విడిపోయాక పూర్తిగా డేటింగ్ లైఫ్ కి దూరంగా ఉంది. కానీ ఇటీవల 53ఏళ్ల మలైకా 30 ఏళ్ల కుర్రాడితో ఓ పబ్లిక్ ఈవెంట్లో కనిపించడంతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇటీవల ముంబైలో జరిగిన ఎన్రిక్ ఇగ్లేసియాస్ కచేరీలో కనిపించిన ఆ ముప్పై ఏళ్ల యువకుడు ఎవరో అంటూ హిందీ మీడియా చాలా ఊహాగానాలను సాగించింది. ఈవెంట్లో మలైకా హుషారుగా, సరదాగా సాయంత్రం గడుపుతూ, నృత్యం చేస్తూ, పాప్ స్టార్ హిట్ పాటలతో హమ్ చేస్తూ కనిపించింది. అయితే ఆ సమయంలో తన చెంతనే ఉన్న ఆరున్నర అడుగుల ఆజానుభాహుడు ఎవరో అంటూ కెమెరాలను జూమ్ చేయడం ఆసక్తిని రేకెత్తించింది. మలైకా అరోరా మిస్టరీ మ్యాన్ ఎవరై ఉ ంటారు? అన్న చర్చా సోషల్ మీడియాలో మొదలైంది. ఈ భారీ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో మలైకాతో ఉన్న మిస్టరీ మ్యాన్ ని గుర్తు పట్టేందుకు చాలా మంది ప్రయత్నించారు. ఇన్నిరోజులు మలైకాపై సరైన గాసిప్పులు లేవు. ఇకపై ప్రతిరోజూ ఏదో ఒక విధంగా కొత్త వార్తలు పుట్టుకు రావడం ఖాయం. కుమారుడి డెబ్యూ ఎప్పుడు? మలైకా ఇప్పటికే ఎదిగేసిన టీనేజర్ కి మామ్. ఇప్పుడు తన బాధ్యతలు చాలా పెద్దవి.


## కాంప్రమైజ్ కాలేకనే బంపరాఫర్ ను వదులుకున్నా!

ఒకరు చేయాల్సిన సినిమాలు వారు వదులుకోవడం వల్లనో లేక మరే ఇతర కారణాల వల్లనో వేరే వారి చేతుల్లోకి వెళ్తాయి. అయితే ఆ విషయాలు కొన్ని సార్లు బయటకు వస్తే మరికొన్ని సార్లు మరుగున పడతాయి. ఇంకొన్ని సార్లు చాలా ఏళ్ల తర్వాత అనుకోకుండా ఆ విషయాలు బయట పడుతూ ఉంటాయి. ఇప్పుడలానే ఓ విషయాన్ని వెల్లడించారు బాలీవుడ్ నటి రవీనా టాండన్. 1993లో వచ్చిన డర్ మూవీ హీరోయిన్ గా బాలీవుడ్ లో ఎన్నో సినిమాలు చేసిన రవీనా గతంలో తాను ఓ సూపర్ స్టార్ ఫిల్మ్ ను వదులుకున్నట్టు ఇన్నేళ్ల తర్వాత బయటపెట్టారు. ఆ సినిమానే డర్. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ యష్ చోప్రా దర్శకత్వంలో 1993లో వచ్చిన డర్ సినిమాలో సన్నీ డియోల్, షారుఖ్ ఖాన్ గా నటించగా, ఆ సినిమా కోసం మేకర్స్ ముందుగా తననే సంప్రదించారని చెప్పారు రవీనా. ఆ సినిమాలోని కొన్ని సీన్స్ నచ్చకపోవడం మరియు మూవీలో స్విమ్ సూట్ లో కనిపించాల్సి రావడం వల్లే డర్ మూవీని తాను వదులుకున్నట్టు 32 ఏళ్ల తర్వాత రవీనా అసలు విషయాన్ని బయటపెట్టారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి తనకు తానుగా కొన్ని రూల్స్ ను పెట్టుకున్నానని, వాటిని బ్రేక్ చేసి కాంప్రమైజ్ అవడం ఇష్టలేకనే భారీ ఆఫర్ అయినప్పటికీ




దాన్ని రిజెక్ట్ చేసినట్టు రవీనా వివరించారు. అయితే తాను డర్ సినిమాకు నో చెప్పాక ఆ ఛాన్స్ జూహీ చావ్లాకు వెళ్లిందని ఆమె గుర్తు చేసుకున్నారు. డర్ మూవీలో సన్నీ డియోల్ హీరోగా నటించగా, షారుఖ్ విలన్ గా మెప్పించారు. డర్ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ బ్లాక్ బస్టర్ గా నిలవడమే కాకుండా, ఆ సినిమాలో షారుఖ్ యాక్టింగ్ కు ఎన్నో ప్రశంసలు కూడా వచ్చాయి. ఈ మూవీకి షారుఖ్ బెస్ట్ విలన్ గా ఫిల్మ్ ఫేర్ అవార్డు కూడా అందుకున్నారు.

## చీరకట్టులో హృదయాన్ని తాకుతున్న మానస చౌదరి!



ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు గ్లామర్ తోనే కాదు సాంప్రదాయంగా ఆకట్టుకుంటూ అభిమానులలో గౌరవాన్ని పెంచుకుంటున్నారు. మరి కొంతమంది ఆ చీరకట్టులో కూడా గ్లామర్ వలకబోస్తూ ఫ్యాన్స్ ను ఫిదా చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా చీరకట్టులో కనిపించి, యువత హృదయాన్ని తాకుతూ అందరి దృష్టిని ఆకర్షించింది యంగ్ బ్యూటీ మానస చౌదరి. తాజాగా చీరకట్టులో దర్శనమిచ్చిన ఈమె.. తన అందాలతో అభిమానులను ఆకట్టుకుంది. సాంప్రదాయంగా కనిపిస్తూ తనపై గౌరవాన్ని మరింత పెంచుకుంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. విషయంలోకి వెళ్తే.. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటూ అభిమానులకు చేరువవుతున్న నటీమణులలో మానస చౌదరి కూడా ఒకరు. ప్రస్తుతం సోషల్ మీడియాలో పర్పుల్ ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఇటు సెలబ్రిటీలు కూడా పర్పుల్ కలర్ డ్రెస్సులు, చీరలు ధరించి ట్రెండు ని బాగా యూజ్ చేసుకుంటున్నారు. అందులో భాగంగానే తాజాగా మానస చౌదరి కూడా ఇలా పర్పుల్ కలర్ చీర ధరించి తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. సింగిల్ ప్లేర్ తో పైను సరిచేసిన ఈమె.. తన జుట్టును గాలికి వదిలేసి తన స్టైలిష్ లుక్కును కంప్లీట్ చేసింది. ఈ చీర కట్టులో ఎంతో అందంగా ముద్దుగా కనిపిస్తోంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం మానస చౌదరికి సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మానస చౌదరి కెరియర్ విషయానికి వస్తే.. సుమా కొడుకు రోషన్ కనకాల హీరోగా వచ్చిన బబుల్గం చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది తెలుగు అమ్మాయి మానస చౌదరి. ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొన్న ఈమె తన బ్యాక్ గ్రౌండ్ గురించి కూడా చెప్పుకొచ్చింది. మానస చౌదరి మాట్లాడుతూ..” నేను చిత్తూరు జిల్లా పుత్తూరులో జన్మించాను. కానీ చెన్నైలో పెరిగాను. మా నాన్న వ్యాపారం చేస్తారు. నాకు ఎటువంటి సినిమా నేపథ్యం లేదు. నిజానికి నేను ఇండస్ట్రీలోకి రావాలనుకోలేదు. కానీ కాలక్రమేనా సినిమాపై ఇష్టం పెరిగి, ఇండస్ట్రీలోకి వచ్చాను .

## అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..?



తెలుగులో రిజల్ట్ తో సంబంధం లేకుండా అవకాశాలు అందుకుంది శ్రీ లీల. ధమాకా హిట్ తర్వాత వరుస సినిమాలు చేసిన అమ్మడు సరైన ఫలితాలు రాబట్టుకోలేదు. ఐతే అమ్మడు మాత్రం ఇప్పటికీ తన ప్రయత్నాలు కొనసాగిస్తుంది. రీసెంట్ గా వచ్చిన మాస్ జాతరతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కాలని చూసినా కూడా అది జరగలేదు. ఐతే శ్రీలీల తెలుగుతో పాటు హిందీలో సినిమాలు చేస్తుంది. తమిళ్ లో తొలి సినిమా పరాశక్తితో వస్తుంది. శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాను సుధ కొంగర డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా కనిపించనున్నారు. తమిళ్ లో శ్రీలీలకు తొలి అవకాశం గా పరాశక్తి వచ్చింది. ఈ సినిమాతో ఎలాగైనా కోలీవుడ్ లో తన టాలెంట్ ప్రూవ్ చేయాలని చూస్తుంది. తెలుగు సినిమాల్లో శ్రీలీల డ్యాన్స్ లకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. కానీ యాక్టింగ్ పరంగా ఆమెకు సరైన గుర్తింపు రావట్లేదు. అందుకే కోలీవుడ్ లో కొత్తగా కెరీర్ స్టార్ట్ చేసిన శ్రీ లీల బలమైన పాత్రలు, యాక్టింగ్ కి స్కోప్ ఉన్న రోల్స్ తో మెప్పించాలని చూస్తుంది. పరాశక్తి సినిమాతో శ్రీ లీల తమిళ్ లో తన సత్తా చాటాలని చూస్తుంది. సినిమా నుంచి వచ్చిన టీజర్ ఇంట్రెస్టింగ్ గా అనిపించగా రీసెంట్ గా పరాశక్తి నుంచి ఒక సాంగ్ కూడా రిలీజైంది. పరాశక్తి సినిమా 2026 సంక్రాంతి రేసులో రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాతో శివ కార్తికేయన్ భారీ టార్గెట్ పెట్టుకున్నట్టు తెలుస్తుంది. శ్రీ లీల కూడా ఈ సినిమాతో హిట్ టార్గెట్ పెట్టుకుంది. శ్రీ లీల హిందీలో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది. అక్కడ కూడా అమ్మడు తన డ్యాన్స్ అండ్ యాక్టింగ్ తో బీ టౌన్ ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది. శ్రీ లీల టాలెంట్ ని పర్ఫెక్ట్ గా వాడుకునే ఛాన్స్ కోసం ఎదురుచూస్తుంది అమ్మడు. తమిళ్ లో పరాశక్తితో అమ్మడికి మంచి క్రేజ్ వచ్చేలా ఉంది. కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లోనే కాస్త ఎక్కువ జాగ్రత్త పడాల్సి ఉంటుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com